క్లుప్తంగా

ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

నార్నూర్: తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఈఎంఆర్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ శుక్రవారం తెలిపారు. ఈనెల 22 నుంచి వచ్చేనెల 22 వరకు అడ్మిషన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎయిడెడ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల, సీబీఎస్ఈ అనుబంధ పాఠశాలలో ఐదో తరగతి పూర్తి చేసిన అన్ని జిల్లాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. అలాగే 7,8 తరగతిలో మిగిలిన సీట్లను కూడా భర్తీ చేయడం జరుగుతుందన్నారు.

గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి చేస్తాం

బోథ్: గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కౌఠ(బి), పొచ్చెర, నారాయణపూర్ గ్రామాల్లో సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలు అభివృద్ధిలో వెనకబడ్డాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులు చకచక జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు ప్రఫుల్ చందర్ రెడ్డి, మహేందర్, రాజురెడ్డి, పోశెట్టి, అబ్రర్, రాజశేఖర్ రెడ్డి, గుడాల శేఖర్, నాగ బూషణ్ రెడ్డి, ఉమేష్ పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

బోథ్/నేరడిగొండ: మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ని లువెత్తు బంగారం సమర్పించారు. అనంతరం సమ్మక్క సారక్క గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ తుల శ్రీ నివాస్, ఇచ్చోడ ఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి, తిరుమ ల్ గౌడ్, శ్రీధర్‌రెడ్డి, జుగాదిరావ్, తుల హరీష్, మహేందర్, విజయ్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే రాజకీయాల్లోకి..

తాంసి: ప్రజాసమస్యలు పరిష్కరించేందుకే రాజకీయాల్లోకి వస్తున్నానని ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్ రావు అన్నారు. శుక్రవారం మండలంలో అంబుగాం, గిరిగాం, వామన్‌నగర్, లీంగూడ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదిలాబాద్ ఎంపీగా తనకే అధిష్టానం టికెట్ కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంశోద్దీన్, గుడిహత్నూర్ మండల కన్వీనర్ కరుణాకర్, ఎక్‌నాథ్ పటేల్, కుడ్మేత సంగీత్, జంగు పటేల్, రమేశ్, తుకారం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన కలెక్టర్

తాంసి: భీంపూర్ మండలంలోని గొల్లఘాట్ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులతో మాట్లాడి బోధన తీరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలకు చెందిన 2వ తరగతి విద్యార్థి వివేక్ టూ టెబుల్ అడగా చురుగ్గా సమాధానం ఇవ్వడం కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థితో కరచాలనం చేసి అభినందించారు.

సన్మానం

బోథ్: బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన బొడ్డు గంగారెడ్డి, వైస్ చైర్మన్ ఆడె వసంత్ రావ్, డైరెక్టర్లను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రఫుల్ చందర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్మ వినయ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భూపెల్లి శ్రీధర్, మహేందర్, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, గుడాల శేఖర్, గుడాల అనీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఇంద్రవెల్లి: తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ముద్రించిన 2024 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై దుబ్బక సునీల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఉయిక విష్ణు, కాత్లే పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: పీఆర్టీయూ తెలంగాణ జిల్లా శాఖ క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత ఆవిష్కరించారు. శుక్రవారం డీఈవో కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్‌సింగ్, నర్ర నవీన్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్‌ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్, రూపావత్ దినేష్, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

అడుగడుగునా గుంతలు

- అధ్వానంగా రింగ్‌రోడ్డు
- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ఆయా గ్రామాల ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



జైత్రంతండా సమీపంలో కంకర తేలిన రోడ్డు



అంజి సమీపంలో గుంతలు పడిన రోడ్డు

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల్లోని సుమారు 50పైగా మారుమూల గ్రామాలకు అనుసంధానంగా ఉన్న రింగ్ రోడ్డుపై అడుగడుగునా గుంతలే దర్శనమిస్తున్నాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలు రాకపోలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర సమయంలో వాహనాలు, అంబులెన్స్‌లు సమయానికి రాక ఆస్పత్రులకు సకాలంలో చేరలేకపోతున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గుంతల రోడ్డుపై అవస్థలు..

రింగ్ రోడ్డుపై అడుగడుగున గుంతలు ఏర్పాడి అధ్వానంగా మారింది. ఇంద్రవెల్లి మండలంలోని అంజీ, వడగామ్, వాల్గొండ, హీరపూర్, దస్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సుమారు 45 గ్రామాలతో పాటు సిరికొండ మండలంలోని పొచ్చంపల్లి, కన్నాపూర్, కన్నాపూర్‌గూడ, ముత్యంపేట్, లక్ష్మీపూర్ ప్రజలు ప్రతీ రోజు రింగ్ రోడ్డు ద్వారానే ప్రయాణం చేస్తారు. ఇటు ఇంద్రవెల్లి మండల కేంద్రానికి, అటు సిరికొండ మండల కేంద్రం మీదుగా ఇచ్చోడ, ఆదిలాబాద్‌కు ప్రయణం చేస్తారు. కానీ గత పది సంవత్సరాల నుంచి మరమ్మతులు చేయకపోవడంతో రోడ్డు పూర్తిగా గుంతలు పడింది. అత్యవసర సమయంలో ఆస్పత్రులకు చేరలేకపోతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

మరమ్మతులపై నిర్లక్ష్యం..

ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల పరిధిలోని సుమారు 50 గ్రామాలకు అనుబంధంగా ఉన్న రింగ్ రోడ్డు మరమ్మత్తులపై అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. పది సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోవడం లేదు. దీంతో రింగ్ రోడ్డుకు అడుగడుగున గుంతలు పడ్డాయి. అధికారుల నిర్లక్ష్యంగా 50పైగా గ్రామాల ప్రజలకు ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ఎమ్మెల్యే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేయాలి



రింగ్ రోడ్డుకు అడుగడుగున గుంతలు పడడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. పది నిమిషాల ప్రయాణికి 40 నిమిషాలు పడుతోంది. అధికారులు, ఎమ్మెల్యే, ఎంపీలు దృష్టి సారించి రింగ్ రోడ్డుకు మరమ్మతులు చేయించాలి.

– కినక లచ్చు పటేల్, వాల్గొండ

ఆటో నడపలేక పోతున్నం



ఇంద్రవెల్లి, సిరికొండ మండలంలోని గ్రామాలకు అనుబంధంగా ఉన్న రింగ్‌రోడ్డుపై గుంతలు ఉండడంతో ఆటో నడపలేక పోతున్నాం. ఆటో నడపడం చాలా కష్టంగా ఉంది. అత్యవసర సమయంలో రోగులను ఆసుపత్రికి చేర్చలేకపోతున్నాం.

– మారుతి, ఆటోడ్రైవర్

ఎవరూ పట్టించుకోవడం లేదు



ఇంద్రవెల్లి నుంచి అనేక మారుమూల గ్రామాల మీదుగా ఉన్న రింగ్ రోడ్డు గుంతలు ఏర్పడి ఆధ్వానంగా మారింది. 10 సంవత్సరాలు అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఆదివాసీ గ్రామాల సంబంధించిన రోడ్లపై నిర్లక్ష్యం చేస్తున్నారు.

– పెందోర్ శంకర్, వాల్గొండ

అలరించిన ఫుడ్ ఫెస్టివల్



వంటకాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



వంటకాలను రుచి చుస్తున్న జెడ్పీటీసీ, ఎంఈవో

తలమడుగు: మండలంలోని సుంకిడి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివెల్ నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులు తయారు చేసిన వంటకాలు ఆకట్టుకున్నాయి. జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, ఎంఈవో నారాయణ, ఎంపీపీ లక్ష్మి రాజేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు అలవర్చుకోవాలని కోరారు. పరీక్షల సమయం సమీపిస్తున్నందున సమయాన్ని వృథా చేయకుండా వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు స్వామి, మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్, గౌరమ్మ వెంకన్న యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జైనథ్: మండలంలోని కాన్ప మేడిగూడ- ఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఇంటి వద్ద తయారు చేసి తీసుకువచ్చిన వంటకాలను పాఠశాలలో ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యవాన్ చిక్టే మాట్లాడుతూ.. విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ, పాఠశాల చైర్మన్ అడెల్లు, వీడీసీ చైర్మన్ రాంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరామర్శ

బోథ్: మండలంలోని అందూర్ గ్రామానికి చెందిన నైతు నాగుబాయి, పంద్రం జంగు బాపు ఇటీవల మృతి చెందడంతో మాజీ ఎంపీ నగేశ్ శుక్రవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, రాజేశ్వర్, తులసీరాం, విష్ణు, మడావి రామారావ్ ఉన్నారు.

గాడ్గే మహరాజ్ జయంతి



పూజ చేస్తున్న రజకులు

ఆదిలాబాద్‌రూరల్: రజకుల కుల గురువు శ్రీసంత్ గాడ్గే మహరాజ్ 148వ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని రజక సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. గాడ్గే మహరాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. రజక సంఘం అడహక్ కమిటీ సభ్యులు మల్కుల్‌వార్ సంతోష్ మాట్లాడుతూ.. రజకుల సంక్షేమం, అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో రజక కులస్తులు రాజేశ్వర్, లింగన్న, రవీందర్, గంగాధర్, శ్యాం, సోమేష్, శ్రీనివాస్, శివదాస్ పాల్గొన్నారు.

ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలి

- మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్



పన్ను వసూళ్లను పరిశీలిస్తున్న కమిషనర్

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణ ప్రజలు ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎండి.ఖమర్ అహ్మద్ కోరారు. ఆర్థిక సంవత్సర గడువు సమీపిస్తున్న నేపథ్యంలో బల్దియా సిబ్బంది చేపట్టిన పన్నుల వసూళ్ల ప్రక్రియను శుక్రవారం ఆయన పరిశీలించారు. తాంసి బస్టాండ్, భుక్తాపూర్ ఏరియాలో దీర్ఘకాలంగా పన్నులు చెల్లించనటువంటి షాపులను సందర్శించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఐదు షాపులను బల్దియా సిబ్బంది సీజ్ చేశారు. షాపుల యజమానులతో పాటు గృహాలకు సంబంధించి పన్నులను ప్రతిఒక్కరూ సకాలంలో చెల్లించాలని కోరారు. పన్నులను చెల్లించకుంటే దుకాణలను సీజ్ చేయడంతో పాటు నీటి కనెక్షన్ కట్ చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట రెవెన్యూ అధికారి జాదవ్ కృష్ణ, ఆర్ఐ వెంకటేశ్ పాల్గొన్నారు.

'బీజేపీకి గుణపాఠం చెబుతాం'



మాట్లాడుతున్న పూసం సచిన్

ఎదులాపురం: జిల్లా అభివృద్ధికి అనేక హామీలిచ్చి విస్మరించిన బీజేపీకి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని జిల్లా సీపీఎం నేతలు హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరుగుతున్న రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో వారు పాల్గొన్నారు. జిల్లాలో చేస్తున్న కృషి, భవిష్యత్ కార్యాచరణను పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూసం సచిన్ ప్రవేశపెట్టారు. గత పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించిన జిల్లా అభివృద్ధికి బీజేపీ చేసింది శూన్యం అని మండిపడ్డారు. సీసీఐ (సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) తెరిపిస్తామని, ఆదిలాబాద్ టూ ఆర్మూర్ రైల్వేలైన్, జిల్లా కేంద్రంలో ఏరో డ్రమ్, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంకా రాఘవులు, బండి దత్తాత్రి, తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు



ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

తాంసి: నిపాని ఎంపీటీసీ నిధుల దుర్వినియోగంపై శుక్రవారం భీంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీ కిష్టు ఫిర్యాదు చేశారు. ఎంపీటీసీ నిధుల ద్వారా తనకు తెలియకుండా సీసీరోడ్లు, డ్రెయినేజీ పనులు చేపట్టినట్లు ఎంపీడీవో గోపికృష్ణ రెడ్డికి ఫిర్యాదు చేశారు. నిధులు ఎవరైతే వాడుకున్నారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులు

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని మానవహక్కుల వేదిక కార్యాలయంలో శుక్రవారం విద్యార్థి సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏఎస్‌యూ, పీడీఎస్‌యూ, టీవీవీ, ఏఐఎస్ బీ, ఎన్ఎస్‌యూఐ, టీఎస్ఎఫ్, ఎస్ఎం సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలోని విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కరంతో పాటు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సుగుణక్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉమ్మడి పాత జిల్లాలన్నిటికి ఒకొక్క యూనివర్సిటీ ఉందని, ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీలు ఎక్కువగా ఉండే ప్రాంతంలో యూనివర్సిటీ లేదన్నారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు టీవీవీ జిల్లా అధ్యక్షుడు రాహుల్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షుడు రాహుల్, ఏఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు దాదేరావు, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించండి



మాట్లాడుతున్న చంద్రకళ

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ పట్టణంలోని బాలాజీనగర్‌లో గల తన ఇంటి స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయిస్తానని బెదిరింపులకు గురిచేస్తున్న వ్యక్తుల నుంచి రక్షణ కల్పించాలని బాధితురాలు జైస్వాల్ చంద్రకళ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రింట్‌మీడియా ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. తన తండ్రి రాంలాల్ జస్వాన్‌తో కలిసి బాలాజీనగర్‌లో నివాసం ఉండేవారమన్నారు. 2003లో తండ్రి మృతి చెందడంతో తాను దివ్యాంగురాలు కావడంతో రెండేళ్ల అనంతరం తన సోదరి వద్దకు వెళ్లి హైదరాబాద్‌లో నివాసం ఉంటునని పేర్కొన్నారు. తమకు సంబంధం లేని ఓ కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ప్లాట్ కబ్జా చేయడమే కాకుండా బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

డీఎస్పీ జీవన్‌రెడ్డికి అభినందనల వెల్లువ



డీఎస్పీని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎల్.జీవన్ రెడ్డికి అభినందనలు వెల్లువెత్తాయి. పలువురు శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసి సత్కరించారు. డీఎస్పీని కలిసిన వారిలో దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దిగంబర్ రావ్ పాటిల్, మహేందర్, మోహన్, రఘునాథ్, గేడం సాగర్, సూరజ్, సోన్‌కాంబ్లే ఉన్నారు. అలాగే కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలోనూ డీఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. కాంగ్రెస్ నాయకులు ఆనంద్ రావ్, సాయిచరణ్ గౌడ్, ధర్మపురి చంద్రశేఖర్, చంద్రాల రాహుల్, నలిమేల నవీన్ రెడ్డి, వేముల నాగరాజు తదితరులున్నారు.

'అమ్మాయిలను వేధిస్తే చర్యలు'



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

తలమడుగు: అమ్మాయిలను ఎవరైనా వేధిస్తే చర్యల తప్పవని షీటీం సిబ్బంది సుశీల, సత్యమోహన్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని పల్లి(బి) జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు షీటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో, గ్రామాలలో అమ్మాయిలను ఎవరైనా పోకిరిలు ఏడిపించిన, ర్యాగింగ్ చేసిన చర్యలు తీసుకుంటామన్నారు. అత్యవసర పరిస్థిల్లో 100కు, 1930కి కాల్ చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. షీటీంకు బాధితులు ఎవరైతే కంప్లైంట్ చేస్తారో వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



సభ్యులకు శిక్షణ ఇస్తున్న డీపీఎం గంగన్న

తలమడుగు: మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఐకేపీ డీపీఎం గంగన్న అన్నారు. శుక్రవారం మండలంలోని సుంకిడి రైతువేదికలో తలమడుగు, తాంసి, భీంపూర్ మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు రెండు రోజులపాటు లఖ్‌పతి దీదీపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘ సభ్యులకు లఖ్‌పతి దీదీ (సంఘ సభ్యురాలు లక్షాధికార్లు) తయారీ చేసేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అందించే పథకాలను సద్వియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తమ్మల శ్రీనివాస్, రాపెల్లి స్వామిప్రసాద్, రవీందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బాధాకరం



పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్



నివాళులర్పిస్తున్న జోగు రామన్న

ఉట్నూర్‌రూరల్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో లాస్య చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఐక్యమాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలోని ఫకీర్‌గుట్ట కాలనీలో ఐక్యమాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు సుభాశ్ బొంకంటి, కులస్తులు కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో నాయకులు సునీల్, స్వామి, ఉషన్న, పురుషోత్తం, రాజ్‌కుమార్, ప్రశాంత్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణం పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో లాస్య నందిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అతిపిన్న వయస్సులో ఎమ్మెల్యేగా ఎన్నికై రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండారి సతీష్, సంద నర్సింగ్, ఇజ్జగిరి నారాయణ, రోకండ్ల రమేశ్, స్వరూపరాణి, కరుణ, ధమ్మపాల్, శ్రీనివాస్, రాంకుమార్ పాల్గొన్నారు.

నేరడిగొండ: ఎమ్మెల్యేగా ప్రజామన్ననలు పొందిన బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం బాధాకరమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. లాస్య నందిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఇచ్చోడ: ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల బీఆర్ఎస్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ యువ ఎమ్మెల్యేను కోల్పోయిందన్నారు.

నేడు వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

ఇచ్చోడ: మండల కేంద్రంలో బ్రహ్మంగారి ఆలయంలో శనివారం వీర బహ్మేంద్ర స్వామి కల్యాణాన్ని మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించనున్నట్లు విశ్వబ్రహ్మణ, విశ్వకర్మ సంఘం నాయకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కల్యాణాన్ని తిలకించాలని కోరారు.

ఎర్రం విఠల్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని అంకోలి గ్రామానికి చెందిన ఎర్రం విఠల్ సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అంకోలి గ్రామానికి వెళ్లి ఎర్రం విఠల్, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని వేడుకున్నారు.